ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 11-12-2025 సంపుటి : 1 సంచిక :175 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## వాళ్లకే జన్మతః పౌరసత్వం.. ధనిక వలసదారులకు కాదు

ధనిక వలసదారులు లబ్ధి పొందడానికే ఈ విధానం కాదంటూ వ్యాఖ్య

ఈ కేసులో సుప్రీంకోర్టులో ఓడిపోతే అది వినాశకరమని హెచ్చరిక



అమెరికాలో జన్మతః పౌరసత్వం (బర్త్‌రైట్ సిటిజన్‌షిప్) అనేది బానిసల పిల్లల కోసం ఉద్దేశించిందే తప్ప, ఇతర దేశాల నుంచి వచ్చే ధనిక వలసదారులు తమ కుటుంబం మిగతా 2లో

## కాంగోలో బాంబు పేలుడు... 30 మందికి పైగా మృతి

తూర్పు కాంగోలోని సెంజ్ పట్టణం సమీపంలో జరిగిన బాంబు పేలుడులో కనీసం 30 మందికి లోగా మరణించారు.



గోమా: తూర్పు కాంగోలోని సెంజ్ పట్టణం సమీపంలో జరిగిన బాంబు పేలుడులో కనీసం 30 మందికి లోగా మరణించారు. మరో 20 మందికి పైగా గాయపడ్డారు. సైన్యానికి, ప్రభుత్వ అనుకూల సాయుధ ముఠాలకు మధ్య ఘర్షణలో భాగంగా ఈ దుర్ఘటన జరిగింది. మిగతా 2లో

## మరోసారి వార్ కు ఇజ్రాయిల్?

ఇజ్రాయెల్ మరోసారి యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



ఇజ్రాయెల్ మరోసారి యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మిగతా 2లో

## నిత్యాన్నదానంలో ఎలాంటి లోటు ఉండదు



- ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షా విరమణలు.. అధికారులకు హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు
- అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తాం: ఏపీ హోంమంత్రి అనిత భరోసా
- హోంమంత్రి అనితతో భేటీ అయిన అగ్రిగోల్డ్ బాధితులు
- కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్

అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని బాధితుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సచివాలయంలో నిన్న హోంమంత్రి వంగలపూడి అనితతో మిగతా 2లో

డిసెంబర్ 11 నుంచి 25 వరకు 'అటల్ సందేశ్ యాత్ర'

ఆయనకు రాజకీయంగా ఒక్క శత్రువు కూడా లేరు

యాత్రలో పాల్గొనాలని కూటమి ప్రజాప్రతినిధులకు సీఎం చంద్రబాబు పిలుపు

పోఖ్రాన్ అణుపరీక్షలు, స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు వాజ్‌పేయి ఘనతలేనని కితాబు

రాష్ట్ర అభివృద్ధికి వాజ్‌పేయి ఎంతగానో సహకరించారని గుర్తుచేసుకున్న చంద్రబాబు

సచివాలయంలో మంత్రులు, హెచ్ఓడీలు, సెక్రటరీలతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో చంద్రబాబు మంత్రుల పనితీరుపై అసహనం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

సమావేశంలో మంత్రుల పనితీరును సీఎం ప్రస్థావించినట్టు సమాచారం.

ఈ సందర్భంగా మీలో ఎలాంటి మార్పు రాలేదంటూ అసహనం వ్యక్తం చేశారట.

ప్రభుత్వ అధికారులు ప్రతికూల ఆలోచనలను వీడి, సానుకూల దృక్పథంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

కేవలం పని, ఫలితమే కాకుండా ప్రజలతో వ్యవహరించే శైలి కూడా ముఖ్యమని ఆయన హితవు పలికారు.

# అధికారుల్లో ప్రతికూల ఆలోచనలు వీడాలి

### మీలో ఎలాంటి మార్పు రాలేదు..

### అధికారులూ.. ఆలోచనా విధానం మార్చుకోండి

### పనితీరుతో పాటు ప్రవర్తన కూడా ముఖ్యమని వ్యాఖ్య

### జనవరి 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లో ఉండాలన్న ముఖ్యమంత్రి

### రెవెన్యూ, దేవాదాయ శాఖల పనితీరు మెరుగుపడాలి

ప్రభుత్వ అధికారులు ప్రతికూల ఆలోచనలను వీడి, సానుకూల దృక్పథంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పని, ఫలితమే కాకుండా ప్రజలతో వ్యవహరించే శైలి కూడా ముఖ్యమని ఆయన హితవు పలికారు. బుధవారం అమరావతిలో శాఖాధిపతులు (హెచ్ఓడీలు), కార్యదర్శులతో నిర్వహించిన మిగతా 2లో

"ప్రభుత్వంలో ఏ స్థాయి అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి" అని ఆయన సూచించారు.ముఖ్యంగా దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు




## ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు



- చంద్రబాబుది ఎప్పుడూ కార్పొరేట్ పక్షపాతమేనని విమర్శ
- కోటి సంతకాల సేకరణతో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్న బొత్స
- రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- రాష్ట్రంలో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

రాష్ట్రంలో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు మిగతా 2లో

## ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

### అందుకే రాజకీయాలకు దూరంగా ఉన్నా..

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఉద్యమం

కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని

గుడివాడలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో మాజీ మంత్రి కొడాలి నాని పాల్గొన్నారు.



గుడివాడలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో మాజీ మంత్రి కొడాలి నాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొడాలి కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## బెంగాల్ ఎన్నికల్లో లబ్ధికే వందేమాతరంపై చర్చ



కేంద్రంపై రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే ధ్వజం

పార్లమెంట్‌లో సామాన్య ప్రజల సమస్యలపై చర్చించి, పరిష్కరించిన రోజున మాత్రమే భారత మాతకు నిజమైన నివాళి అని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తెలిపారు

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో సామాన్య ప్రజల సమస్యలపై చర్చించి, మిగతా 2లో

## "హిందూ మతం అంటే అందరికీ చిన్న విషయంగా కనిపిస్తోంది"

### టీటీడీలో అవినీతిని బయటకు తీస్తాం

తిరుమల తిరుపతి దేవస్థానం లో పట్టు వస్త్రాల స్కామ్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

గతంలో చాలా దేవస్థానాల్లో అక్రమాలు జరిగాయని, తిరుమల విషయంలో బలమైన టీటీడీ బోర్డు, ఎన్డీఏ ప్రభుత్వం ఉందని అన్నారు.



తిరుమల తిరుపతి దేవస్థానం లో పట్టు వస్త్రాల స్కామ్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.మంగళగిరిలో జరిగిన ఒక ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. గతంలో చాలా దేవస్థానాల్లో అక్రమాలు మిగతా 2లో

## హరీశ్‌ను బయటకు, కేటీఆర్‌ను జైలుకు పంపే ప్లాన్.



- రేవంత్‌రెడ్డితో కలిసి కవిత కుట్ర చేస్తున్నారన్న ఎమ్మెల్యే
- బతుకమ్మ పేరుతో కోట్లు దండుకున్నారని ఆరోపణ
- రూ. 1000 కోట్ల భూకుంభకోణానికి పాల్పడ్డారన్న కృష్ణారావు
- మరోసారి మాట్లాడితే చిట్టా విప్పుతానంటూ తీవ్ర హెచ్చరిక

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన మిగతా 2లో

కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు

అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందంటూ కామెంట్స్ చేశారు.

పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు.

గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారంటూ మాజీ మంత్రి సంచలన ట్వీట్ చేశారు.

విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు.

విజన్ డాక్యుమెంట్ కాదు..

విజన్ లెస్' డాక్యుమెంట్. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్.

## సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి

### 'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు

### కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్ అట్టర్‌ఫ్లాప్..

### తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్: హరీష్ రావు ఫైర్



రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్.

కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మిగతా 2లో

## గ్లోబల్ సమ్మిట్‌పై హరీశ్‌రావుది కడుపుమంట



- సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మోడల్ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందుతుంటే, మాజీ మంత్రి హరీశ్‌రావు చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు.
- ఫ్యూచర్ సిటీలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో తొలిరోజునే సుమారు రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని ఆయన వెల్లడించారు.

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మోడల్ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందుతుంటే, మాజీ మంత్రి హరీశ్‌రావు చూసి మిగతా 2లో

# విద్యార్థులకు ఏఐ నైపుణ్యాలు.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో 2.5 కోట్ల సిఎస్ఆర్ నిధులు మంజూరు

**- CSR నిధులతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రికార్డు.**
**- ఇటీవలే ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి కోటి విలువైన వైద్య పరికరాలు.**
**- తాజాగా 2.5 కోట్ల ONGC నిధులతో జిల్లాలో 11 ప్రభుత్వ కాలేజీలు/స్కూళ్ల విద్యార్థులకు AI కంప్యూటర్ నైపుణ్యాలు.**
**- విద్యా, వైద్యం, పరిశ్రమలు, అభివృద్ధి అన్నింటిపై దృష్టి పెడుతూ ప్రశంసలు పొందుతున్న ఎంపీ.**

ఏలూరు/ఢిల్లీ, డిసెంబర్ 09: ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, విద్యార్థి దశలోనే యువతకు ఏఐ నైపుణ్యాలు అందించేందుకు కూడా నడుం బిగించారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఎంపిక చేసిన ఉన్న 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ 11 కాలేజీలు/పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేసేందుకు అయ్యే ఖర్చును భరించవలసిందిగా ఓఎన్జీసీ సంస్థతో మాట్లాడి ఒప్పించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఎంపీ విజ్ఞప్తి మేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఏఐ కంప్యూటర్ ల్యాబుల ఏర్పాటు కోసం రూ. 2.5 కోట్లు ఇచ్చేందుకు ఓఎన్జీసీ సంస్థ అంగీకరించింది. దీనితో ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో 11 కాలేజీలు/పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, కైకలూరు, చింతలపూడి, బుట్టాయిగూడెం, నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఏలూరు, బుట్టాయిగూడెం, జంగారెడ్డిగూడెం, రాజవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వచ్చే జనవరి నాటికి ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు కానున్నాయి....ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి విజన్ కు అనుగుణంగా, ఏలూరు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాలు నేర్పించి వారికి ఉన్నతమైన భవిష్యత్తు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. ఇందులో భాగంగా మొదటి దశలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ల వల్ల కళాశాల/పాఠశాలల్లో చదువుతున్న సుమారు 3000 మంది విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ సంబంధిత నైపుణ్యం నేర్చుకుని, తద్వారా ఉన్నతమైన ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంతే కాకుండా అదే కళాశాల/ పాఠశాలలో చదివి, ఏఐ పట్ల ఆసక్తి ఉన్న పూర్వ విద్యార్థులకు కూడా స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఏఐ నైపుణ్యాన్ని నేర్పిస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు...ఇదే సందర్భంలో, తన విజ్ఞప్తి మేరకు సీఎస్ఆర్ కింద రెండున్నర కోట్ల విలువైన ఏఐ కంప్యూటర్ ల్యాబు పరికరాలు అందించిన ఓఎన్జీసీ సంస్థకు, తన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపకరించే ఈ ప్రాజెక్టులో భాగస్వామిగా పనిచేస్తున్న %ూ==జ% స్వచ్ఛంద సంస్థకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో తెలిపారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇబ్బందులను గమనించి ఇటీవలే గెయిల్ ఇండియా ద్వారా కోటి రూపాయల విలువైన వైద్య పరికరాలను అందజేసిన ఎంపీ పుట్టా మహేష్



కుమార్, నేడు యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఏఐ టెక్నాలజీని తన ఏలూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో 2.5 కోట్ల విలువైన ఏఐ కంప్యూటర్ పరికరాలను అందజేయటం పట్ల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా అభివృద్ధి కోసం కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, అందివచ్చే ఏ అవకాశాన్ని వదిలిపెట్టకుండా, వివిధ కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వరంగ సంస్థలను సంప్రదిస్తూ వారి నుంచి సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాకు నిధులు తీసుకువస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పై రాజకీయ, అధికార వర్గాల నుంచీ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారి కార్యాలయం,
ఏలూరు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ కవర్ చేయవలసిందిగా కోరుచున్నాము

# ప్రత్తి కి గిట్టుబాటు ధర కల్పించాలని ర్యాలీ, నిరసన



సీపీఐ ఆధ్వర్యంలో బుధవారంనాడు ప్రత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ క్రోసూరు మార్కెట్ యార్డులో ధర్నా నిర్వహించారు. లాభసాటి వ్యవసాయంగా చేయాలని క్రోసూరు మండల సిపిఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరావు అన్నారు మండల కేంద్రమైన కోసూరులో సిపిఐ రైతు సంఘం పిలుపుమేరకు బుధవారం క్రోసూరు నాలుగు రోడ్లల సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, ప్రజలకు గిట్టుబాటు ధర కల్పించి నకిలీ విత్తనాలు అరికట్టి రైతంగాని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరి , నాగరాజు, కాళిదాసు ,వెంకయ్య ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. అలాగే సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేయటం జరిగిందని వారు తెలిపారు.

# త్వరలో మరో నాలుగు ఆర్వోబీలు.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



?ఏలూరు/ఢిల్లీ, డిసెంబర్ 10: ఇప్పటికే మంజూరైన 13 ఆర్వోబీలకు తోడు మరో నాలుగు ఆర్వోబీ/ఆర్యూబీలు త్వరలో రాబోతున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు సందర్భంగా లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ సమాధానం ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. అటపాక - వరాహపట్నం ( 83), వదర్లపాడు - వరాహపట్నం (86), పల్లెవాడ- రామవరం ( 91) ఆర్వోబీలపై డీపీఆర్ తయారీ పనులు జరుగుతున్నాయన్న కేంద్ర మంత్రి కొక్కెరపాడు రైస్ మిల్లు వద్ద నిర్మించే ఆర్వోబీకు ఇప్పటికే అనుమతి మంజూరు చేసినట్టు తెలిపారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 11,686 కోట్లతో మొత్తం 316 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్డు అండర్ బ్రిడ్జిలు అనుమతులు మంజూరైనట్లు కేంద్రం తెలిపిందన్నారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో ఏ రైల్వే గేటు వద్దా ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో స్పష్టం చేశారు. ఇట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారి కార్యాలయం,ఏలూరు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ కవర్ చేయవలసిందిగా కోరుచున్నాము

# ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర ను విజయవంతం చేయండి

**- షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం చేయాలి.**
**- రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాలో పోలవరం ప్రాంతాన్ని కలిపి జిల్లాకు కారం తమ్మన్న దొర పేరుపేట్టాలి.**

ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర రదసారధి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్. ఏజెన్సీ ప్రాంత ప్రభుత్వ ఉద్యోగాలలో స్థానిక ఆదివాసులకు రిజర్వేషన్లు కల్పిస్తానని, పోలవరం ముంపు మండలాలతో ప్రత్యేక ఆదివాసి జిల్లా ఏర్పాటుచేస్తానని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆదివాసులకు మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం చేయాలని, రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లోని షెడ్యూల్ భూభాగాన్ని కలిపి జిల్లాకు కారం తమన్న దొర పేరు పెట్టాలని, ఈ ప్రాంత ఆదివాసుల కోరికమేరకు ఏలూరు జిల్లాలో కలిపి రద్దు చేసిన రెవిన్యూ డివిజన్ ను కొనసాగించాలని ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర రదసారధి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు. అలాగే మెగా డీఎస్సీలో రాజ్యాంగ విరుద్ధంగా ఏజెన్సీకి నియమించిన నాన్ ట్రైబల్ టీచర్స్ ని వెనక్కి పంపించి ఆ పోస్టులలో స్థానిక ఆదివాసులతో భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం నెమలిపేట, గుండుగూడెం, గుండం బోరు గ్రామాలలో దాచారం సర్పంచ్చ కంటిపల్లి రామకృష్ణ, మాజీ సర్పంచ్ వర్స నాగేశ్వరావు, పెసా ఉపాధ్యాక్ష, కార్యదర్శులు కంటిపల్లి చిరంజీవి, సోడే వెంకటేష్ ల ఆధ్వర్యంలో సాగిన యాత్రలో రామారావు దొర పాల్గొన్నారు. ఆదివాసుల న్యాయమైన డిమాండ్లని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చదువుకున్న ఆదివాసి యువతకు ఉద్యోగ భద్రత చట్టం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలలో కొనసాగుతున్న ఈ శాంతియుత సత్యాగ్రహ యాత్రకు ఆదివాసులంతా స్వచ్ఛందంగా పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలపాలని రామారావు దొర పిలుపునిస్తోంది. షెడ్యూల్ ప్రాంతానికి రాజ్యాంగం నిర్దేశించిన ప్రత్యేక పరిపాలన నియమాలను పరిగణలోకి తీసుకోకుండా స్థానిక ఆదివాసులతో ఉపాధ్యాయ నియమాకులకు ఉద్దేశించిన జీవో 3 ని సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈ కేసులో న్యాయ ప్రక్రియ కొనసాగినంతకాలం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు



బలమైన వాదనాలు వినిపించని కారణంగా జీవో 3 రద్దు కబడిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఒక్క జీవో రద్దుతో ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులన్ని రద్దయినట్టు వివిధ శాఖలలో స్థానిక ఆదివాసులతో ఉద్యోగ నియామకులకు ఉద్దేశించి అమలులో ఉన్న 28 జీవోలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వాలు నిరాకరిస్తుందని, జీవో 3 రద్దయి గడచిన ఐదేళ్లలో ఏకలవ్యాలు, గురుకులాలు, కేజీబీవీలు, ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలు, పాడేరు మెడికల్ కళాశాల, వైద్య, ఆరోగ్యం మొదలైన వివిధ శాఖలలో సుమారు 20వేల ఉద్యోగాలు కోల్పోయామన్నారు. జీవో 3 రద్దుతో రాష్ట్రంలో షెడ్యూల్ ప్రాంత ఆదివాసుల విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగంలో పురోగతిని కోల్పోయామన్నారు. సీఎం చంద్రబాబు గారు ఇచ్చిన మాట ప్రకారం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం వెంటనే చేయకపోతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రకటించి డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా మరోమారు చారిత్రకమైన అన్యాయానికి గురవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మాజీ సర్పంచ్ మడకం నాగేశ్వరా రావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ కన్వీనర్ మడకం చందర్ రావు, గుండుగూడెం ఎంపీటీసీ సోడే సాధు, గొమ్ముగూడెం సర్పంచ్ కోడె నాగరాజు, కుక్కునూరు గ్రామసభ కార్యదర్శి వెంకటేష్, మారేడుపాక మాజీ సర్పంచ్ కంటిపల్లి రాజు, జడ్డి శ్రీను, ఇసుకపాడు గ్రామసభ ఉపాధ్యక్ష, కార్యదర్శులు ఊకే దాద్రయ్య, మడకం వెంకటేశ్వర్లు, మడకం వీరయ్య, గజ్జి రాజులు, శీలం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు కొయ్యలగూడెం లో జరిగే రచ్చబండ కోటిసంతకాల ముగింపు కార్యక్రమని కుక్కునూరు మండల అధ్యక్షులు తాంద్ర రాజేష్ గారి ఆధ్వర్యంలో 10 మాజిక్లు, 10కార్లతో భారీగా బయలుదేరిన జన సందోహం, కుకునూర్ మండల పరిధిలో వేల మంది పైగా సంతకాల తో మద్దతు తెలపడం జరిగింది అని, ఇంతటి అపూర్వ స్పందన అన్ని రకాల వర్గలా నుండీ రావడం తో మరింత ఉత్సాహం తో పాటు,పార్టీ కి ఈ కుకునూర్ మండలం లో పునర్ జీవం పోస్తామని తాంద్ర రాజేష్ గారు తెలియజేసారు





# జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలు ప్రారంభించిన అత్తిమల్ల, ఏటుకూరి.

**- వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడా జట్లు**
**- జి ఆర్ సి ఆర్ కె శ్రీచైతన్య పాఠశాల వేదికగా క్రీడలు ప్రారంభం.**

పెదకూరపాడు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా మాణిక్యాలను రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి ప్రోత్సహించి వారికి ఆర్థికంగా ఊతమిచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కె శ్రీచైతన్య పాఠశాల మరోమారు రాష్ట్ర స్థాయి పోటీలు బుధవారం ప్రారంభించారు. టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమల రమేష్, మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య చేతుల మీదుగా జ్యోతి ప్రద్వాలను చేసి క్రీడల ప్రారంభించారు. 12వరకు నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కే శ్రీచైతన్య పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్-20 క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గుత్తా కవిత, రాము తెలిపారు . రాష్ట్ర స్థాయి వాలీబాల్ పురుషుల విభాగంలో మందడి శివరామ కాళిబాబు మెమోరియల్ వారి సహకారంతో డై నైట్ పోటీలు నిర్వహిస్తున్నామని అండర్-20 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో రాయపూడి పాపయ్య-వెంకటసుబ్బమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు పురుష, మహిళల విభాగంలో నిర్వహిస్తున్నామన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ పురుష విభాగంలో తూములూరి ఆదినారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో పోటీలు ఉంటాయన్నారు. క్రీడల్లో పాల్గొని సత్తా చాటిన జట్లకు నగదు బహుమతులతోపాటూ షీల్డ్ అందిస్తున్నామన్నారు. క్రీడల్లో ప్రత్యేక ప్రదర్శన చేసిన వారికి వ్యక్తిగత



బహుమతులు అందిస్తామన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య పాఠశాల తరపున ప్రత్యేక వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. మొదటిరోజు విజయవంతంగా పోటీలు జరిగాయి.

# "మా కళను కాపాడండి" సంక్షేమ చర్యల కోసం డప్పు కళాకారుల ఒక్కటైన స్వరం




శ్రీకాళహస్తి, డిసెంబర్ 10, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్

డప్పు కళాకారుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వమే ముందుకు రావాలంటూ డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య విజ్ఞప్తి చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో బుధవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డప్పు కళాకారుల జీవనోపాధి కష్టాల్లో ఉందని, రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించడం అత్యవసరమన్నారు. ప్రతి కళాకారుడి కుటుంబానికి గుర్తింపు కార్డులతో పాటు రెండు ఎకరాల సాగు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో 60% రాయితీ, సంపూర్ణ ఆరోగ్య బీమా వంటి కనీస సదుపాయాలు కల్పించాలని విన్నవించారు. జీవిత, ప్రమాద బీమా విషయంలోనూ స్పష్టమైన పథకం తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రమాదవశాత్తు కళాకారుడు మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు కుటుంబానికి పరిహారంగా ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రౌండింగ్ నిధుల ద్వారా డప్పు పరికరాలు అందజేయాలన్నారు. మండలానికో డప్పు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తేనే కళ మీద ఆసక్తి ఉన్నవారికి అవకాశాలు పెరుగుతాయని వెంకటయ్య వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, నాయకులు దేశండి అరుణాచలం, రెడ్డిపల్లి సురేష్, రాగిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితో మైకోడ్ గ్రామ రూపు రేఖలు మారుస్తా

- సర్పంచ్ అభ్యర్థి బిరాదర్ రేవప్ప
- మైకోడ్ గ్రామం అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో చూపిస్తా



కత్తెర గుర్తుతో మైకోడ్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వస్తున్న బిరాదర్ రేవప్ప మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద వినిపించే సమస్యలు నీటి కొరత, రహదారుల సమస్య, యువతలో నిరుద్యోగత, మహిళా చేతివృత్తులకు అవకాశాలు లేవు ఇవన్నీ తెలుసుకొని పరిష్కారం కోసం ముందుకు వచ్చిన బిరాదర్ రేవప్ప గ్రామంలో చిన్న సమస్య అయినా, పెద్ద సమస్య అయినా, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు అతనికి బాగా తెలిసినవే వాటి మీద దృష్టి పెట్టి వాటికి శాశ్వతమైన పరిష్కారాలు తీసుకురావాలన్న తపనతో సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు అడుగు వేశాడు పదవి కోసం కాదు పల్లె గురువుగాతి కోసం అనే దృఢ నిశ్చయంతో ఆయన కత్తెర గుర్తుతో ప్రజల ముందుకు వచ్చాడు.మైకోడ్ గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లాలని ఆశించే ప్రతి కుటుంబం వెంటే ఉండే నాయకత్వం అతడే బిరాదర్ రేవప్ప. ఈసారి మీ ఓటు కేవలం ఓటు కాదు గ్రామ అభివృద్ధికి మీ మద్దతు, మీ ఇంటి భవిష్యత్తుకి, మీ నిర్ణయం, కత్తెర గుర్తు మైకోడ్ గ్రామ అభివృద్ధికి కొత్త బాట.

## మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకుందాం... బి.ఆర్.ఎస్. టిడిపి ఉమ్మడి పార్టీల బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి: మెచ్చు లలిత

బీ ఆర్ఎస్ , టిడిపి ఉమ్మడి పార్టీలు బలపరిచిన, మెచ్చు లలిత ( ఇంటర్ )



మల్కవరం సర్పంచి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ములకలపల్లి మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, (స్వంత పంచాయతీ),మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు అంకత ఉమామహేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మల్కవరం గ్రామ పంచాయతీ సర్పంచి, మెచ్చు లలిత,ఉంగరంగుర్తుకు ఓటు వేయాలని , మల్కవరం , తాల్లమడ , గుత్తవారిగూడెం ,గ్రామాలలో ప్రచారం చేసిన సున్నం నాగమణి మాజీ జడ్పీటీసీ , అంకత ఉమ మహేశ్వర రావు మండల బి ఆర్ ఎస్ నాయకుడు, కొనుసోతు రూప్ సింగ్ మాజీ సర్పంచ్, బుదే కృష్ణయ్య టీడీపీ నాయకుడు నల్లపు మోహన్ రావు బత్తుల మురళి , కొండ్రు మురళి మడివి బాబు వంకా రాము పర్షక మారేష్ వంకా సుశీల పెనుబల్లి విజయ మెచ్చు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

నందిగామ చైతన్య డిగ్రీ కళాశాల నందు ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు



ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ షేక్ రియాజ్ ఈ సందర్భంగా జడ్జి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో పుట్టిన ప్రతి మనిషికి వారి హక్కులకు భంగం కలిగించకుండా ఉండాలని అదేవిధంగా ఎక్కడైనా వివక్షకు గురవుతున్న వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పాలకులు పై ఉన్నదని వివిధ దేశాల్లో వివక్షకు గురి అవుతున్న వారి హక్కుల న్యాయ పోరాట ఫలితమే అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం అని పేర్కొన్నారు విద్యార్థులు సత్ప్రవర్తలతో ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని తత్ ద్వారా తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలని యువత సమాజంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని గంజాయి కొక్కేన్ వంటి మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదని ఆ విధముగా ఎవరైనా చేసినట్లయితే వారి జీవితాలు చీకటి మయం అవుతాయని పేర్కొన్నారు సమాజంలో ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ సమానత్వం వంటి హక్కులకు ఎవరు కూడా భంగం కలిగించ కూడదని అలా కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు ట్రెజరర్ షేక్ ఆజాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వేల్పుల కిషోర్ సీనియర్ న్యాయవాదులు పెసరమెల్లి సురేష్ కొమ్మినేని మౌళేశ్వరరావు గుర్రాల వెంకటరత్నం షేక్ దాదాసాహెబ్ ఆత్కూరి బాలాజీ మల్సీ స్టాప్ గంగా జ్యోతి ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## పరస ఆదయ్య కి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

సత్తుపల్లి పట్టణం మూడవ వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన పరస ఆదయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు అద్దంకి అనిల్,చాంద్ పాషా, మేకల నరసింహారావు, సాంబ,చంటి, శ్రీను, పుచ్చ వెంకటేశ్వరరావు, బాబురావు పాల్గొన్నారు.

# గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు

ఈరోజు గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశం గుడ్ షెఫర్డ్ గుడ్ ఆవరణలో జరిగింది .ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధి తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిస్టర్ యాంటో మాట్లాడుతూ అమరావతి క్రోసూరు పెదకూరపాడు మండలాలలో మహిళలు మరియు బాలల హక్కులపై మా సంస్థ పనిచేస్తుందన్నారు ముఖ్యంగా చేస్తున్న కార్యక్రమాలు 1. బాలల పార్లమెంటు ఏర్పాటు చేసి పిల్లలకు నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుండే పిల్లలు మంచి లక్షణాలు నేర్చుకొని డ్రగ్స్ కు దూరంగా ఉండే విధంగా పిల్లలే మంత్రులుగా ఉండి వారి సమస్యలను తీర్చుకునే విధంగా పార్లమెంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు..2. %జష్ట్రుశ్రీఅషెవ% స్పాన్సర్ షిప్ ప్రోగ్రాం ద్వారా దాదాపుగా 300 పైగా విద్యార్థిని విద్యార్థులను వాళ్లు చదివినంతవరకు చదివించి విద్యకు సహాయం చేయడం జరుగుతుందన్నారు..3. కిషోర్ బాలికల ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఆడపిల్లలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడి జీవితంలో ఒక మంచి స్థాయిలో ఉండి తలెత్తుకొని జీవించే లాగా ఒక మంచి కార్యక్రమం స్పోకెన్ ఇంగ్లీష్ ,కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారి కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పించి దాదాపుగా 600 మంది కిశోర బాలికలను డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మరియు ఆఫీస్ స్టాఫ్ గా ఉద్యోగాల్లో చేర్పించడం జరిగింది..4. మహిళా సంఘాలు ఏర్పాటు చేసి వారికి ఒక కోపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి వాళ్ళు చిన్న చిన్న వ్యాపారాలు చేసి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసుకునేందుకు చేయూతనిస్తున్నాం మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా చైతన్యం కావాలని వారికి చేత ఇవ్వడం జరుగుతుంది..5.



ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా అనేకమంది విడిపోయిన కుటుంబాలను కలిపి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి సామాజిక భద్రత కల్పిస్తూ వారికి కుటుంబ విలువలను తెలియజేస్తున్నాం..6. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలల కార్యక్రమం ద్వారా 2200 మంది బాల కార్మికులను విముక్తి చేసి గురుకుల పాఠశాల కస్తూర్బా గాంధీ స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి హక్కులను కాపాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించి బడిలో కొనసాగే విధంగా తీర్చిదిద్దాం..ఈ కార్యక్రమంలో డియానా మాట్లాడుతూ మా సంస్థ 74 దేశాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంది .మన భారతదేశం కి 1854లో గుడ్ షెఫర్డ్ సంస్థ మొదటిగా బెంగళూరుకి వచ్చింది ఆ తర్వాత మన ప్రాంతంలో వచ్చి 33 సంవత్సరాలుగా సామాజిక సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బెన్ని బాబు మునుగోడు శ్రీనివాసరావు పత్రిక విలేకరులు ఎలక్ట్రానిక్ మీడియా సిస్టర్ స్మిత సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాల ఖతర్నాక్‌లు



సైబర్ నేరగాళ్లు నిరుపేదలకు డబ్బు ఆశ చూపించి ప్రైవేటు బ్యాంకుల్లో ఖాతాలు తెరిపిస్తున్నారు. రూ.5 వేలు చేతిలో పెట్టి ఆ కిట్ పట్టుకుపోతారు. ఆ ఖాతాలతో రూ.కోట్ల లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఈ తరహా మోసాలకు మ్యూల్ అకౌంట్ అగ్రిగేటర్లుగా స్థానికులను నియమించుకుంటున్నారు. అమాయకులతో సేవింగ్, కరెంటు ఖాతాలు తెరిపించి వాటిని అప్పగిస్తే ఒక్కో ఖాతాకు వీరికి రూ.25 వేల నుంచి రూ.30 వేలు ఇస్తున్నారు. ఇదివరకు కాకినాడ, సామర్లకోటకు చెందిన ఆరుగురు పట్టుబడ్డారు. వీరు 55 మందితో ఖాతాలు తెరిపించి విదేశాల్లో ముఠాకు అమ్మేశారు. వారు రూ.8.5 కోట్ల లావాదేవీలు నడిపించారు. అందులో ఒకరు మళ్లీ విశాఖలో దొరికాడు.ఎనిమిది నెలల క్రితం కాకినాడకు చెందిన లోవకృష్ణకు రుణం ఇప్పిస్తామంటూ కర్ణాటక బ్యాంకులో ఖాతా తెరిపించారు ఓ సైబర్ నేరగాడు. బ్యాంకు కిట్ తన దగ్గర దాచిపెట్టుకున్నాడు. ఆ ఖాతా నుంచి రూ.50 లక్షల లావాదేవీలు నిర్వహించాడు. దీంతో లోవకృష్ణ పోలీసులను ఆశ్రయించాడు.

ఇటీవల విశాఖలోని ఎండాడ పోలీస్ స్టేషన్ పరిధిలో డిజిటల్ అరెస్టు పేరుతో ఓ మహిళ నుంచి రూ.8.5 లక్షలు వేరే ఖాతాలోకి జమచేయించారు. ఇందుకు ఉపయోగించిన ఖాతాలను సైబర్ ముఠాలోని నార్ని సతీష్‌చంద్ర(కాకినాడ), సత్యనారాయణ(సామర్లకోట) అందించారని గుర్తించి అరెస్టు చేశారు. ఆరు నెలల క్రితం కాకినాడ పోలీసులు పట్టుకున్న కేసులోనూ సతీష్‌చంద్ర నిందితుడే. ఈ జాగ్రత్తలు అవసరం..సైబర్ నేరాలు ఎక్కువగా బ్యాంకు కరెంటు ఖాతాల ద్వారానే జరుగుతాయి.ఖాతాలను అమ్ముకోవద్దు, అద్దెకు ఇవ్వవద్దు. వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు.తెలిసినవారైనా కరెంటు ఖాతా తెరుద్దామని వస్తే నమ్మకండి. మీ చరవాణి ఎస్ఎంఎస్ ఫార్వర్డ్ ఉందని తెలిస్తే సైబర్ నిపుణులకు చూపించి సరిచేయించుకోండి. సమీపంలో పోలీసులకూ సమాచారం ఇవ్వాలని ఎస్పీ బిందుమాధవ్ సూచించారు. కనిపెట్టడం కష్టం..బ్యాంకులో ఏ లావాదేవీ జరిగినా మన ఫోన్ నెంబర్‌కు సందేశం వస్తుంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో ఓటీపీలు వస్తాయి. అందుకే ఈ ఖాతాలు తెరిపించే దొంగలు ముందుగానే ఆ సిమ్ కార్డులను పట్టుకుపోతారు. కొందరు ఖాతాదారుని చరవాణిలో ఏపీకే ఫైల్స్ ఇన్‌స్టాల్ చేసి ఓటీపీలు తమ మెయిళ్లు, చరవాణిలకు వచ్చేలా చేస్తున్నారు.

## వైకాపా నేతల.. కబ్జా పర్వం



వైకాపా నేతల అక్రమాలు, దౌర్జన్యాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు అడ్డగోలుగా ప్రభుత్వ, ప్రైవేటు భూములను దోచుకున్నారు. అదేమని ప్రశ్నించిన వారిపై దాడులు చేసి అక్రమ కేసులు మోపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వైకాపా నేతల కబ్జాల పర్వం ఇప్పటికీ కొనసాగుతోంది. పీజీఆర్ఎస్‌కు వచ్చిన రెండు ఫిర్యాదులే ఇందుకు నిదర్శనం. ఇతరుల స్థలం ఆక్రమించిన జీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్.. జీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు అలియాస్ లాలుపురం రాము తమ స్థలం కబ్జా చేసి అదేమని ప్రశ్నిస్తే దాడి చేసి గాయపర్చారని పట్టాభిపురానికి చెందిన బాధితుడు ఉప్పు శంకరరావు జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. నడవలేని స్థితిలో ఉన్న ఆయన కుమారుడి సాయంతో పోలీసు కార్యాలయానికి వచ్చి వైకాపా నేత లాలుపురం రాముపై ఫిర్యాదు చేశారు. ఉప్పు శంకరరావు 2011లో లాల్‌పురం గ్రామంలో 324-ఏ సర్వే నంబరులో 13 సెంట్లు స్థలం కొనుగోలు చేశారు. అదే సర్వే నంబరులో రాతంశెట్టి సీతారామాంజనేయులు అలియాస్ లాలుపురం రాము, ఆయన కుటుంబ సభ్యులు కలిసి 32 సెంట్లు స్థలం కొనుగోలు చేశారు.

## మానవ హక్కులు వర్ధిల్లాలి!




ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈరోజు అమరావతి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని అమరావతి మండల తహసిల్దార్ డానియల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పల్లోటి జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమై గాంధీ బొమ్మ సెంటర్ నుండి తిరిగి గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ వరకు మానవ హక్కుల వర్ధిల్లాలి భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి మహిళలపై, దళితులపై , అణగారిన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలు, హింసలకు, దోపిడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పల్లోటి కాలేజ్ డైరెక్టర్ ఫాదర్ బెజ్జం కిషోర్ రాజ్. అమరావతి ఎస్సై రాజశేఖర్. సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో, సిస్టర్ డియానా, సిస్టర్ స్మిత, లక్ష్మణ్ సంస్థ సిబ్బంది పల్లోటి జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు అగస్తిన్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు ఈ ర్యాలీని విజయవంతంగా జయప్రదం చేయడం జరిగింది.

## మానవ హక్కులు వర్ధిల్లాలి!




ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం అమరావతి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అమరావతి మండల తహసిల్దార్ డానియల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పల్లోటి జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమై గాంధీ బొమ్మ సెంటర్ నుండి తిరిగి గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ వరకు మానవ హక్కుల వర్ధిల్లాలి భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి మహిళలపై, దళితులపై , అణగారిన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలు, హింసలకు, దోపిడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పల్లోటి కాలేజ్ డైరెక్టర్ ఫాదర్ బెజ్జం కిషోర్ రాజ్. అమరావతి ఎస్సై రాజశేఖర్. సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో, సిస్టర్ డియానా, సిస్టర్ స్మిత, లక్ష్మణ్ సంస్థ సిబ్బంది పల్లోటి జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు అగస్తిన్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## క్రోసూరు ఐసిడిఎస్ కార్యాలయ మార్పు పై ఎమ్మెల్యేకు వినతిపత్రం



అచ్చంపేట పౌర మానవ హక్కుల స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కార్యదర్శి చిర్రా రాజేష్ కుమార్ బుధవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు వినతిపత్రం అందజేశారు.క్రోసూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ప్రస్తుతం ఉన్న 75 తాళ్లూరు నుంచి క్రోసూరు మండల కేంద్రానికి మార్చి, అక్కడే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ, ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపించి, అవసరమైన ఆదేశాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ కన్స్యూమర్ స్టేట్ వైస్ చైర్మన్ రాంబాబు పాల్గొన్నారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.